TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక :05 ఎడిటర్ : సింగిడి అమృత్ తెలంగాణ బుధవారం.30.07.2025 పేజీలు : 8, వెల:రూ.1.00

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

తాండూరు :అమృత్ తెలంగాణ: ప్రజా సమస్యలు పరిష్కరించడమే నాయకుడి లక్ష్యమని, ప్రతి పేదవాడికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గంలో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ప్రభుత్వ చీఫ్‌విప్ పట్నం మహేందర్‌రెడ్డితో కలిసి డిప్యూటీ సీఎం రూ.275 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారు. రూ.250 కోట్లతో చేపట్టే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల, రూ.25 కోట్లతో తాండూర్ పరిధిలో ఆరు 33/11 కెవి సబ్ స్టేషన్లు, పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. లబ్దిదారులకు రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. అనంతరం కందనెల్లి జీపీఆర్ ఫంక్షన్ హాల్లో జరిగిన సభలో డిప్యూటీ సీఎం మాట్లాడారు. రాష్ట్రంలో కోటి 20 లక్షల కుటుంబాలకుగాను 95 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు అందిస్తున్నట్టు తెలిపారు. ప్రతి నియోజకవర్గానికీ మొదటి విడతగా 3,500 ఇండ్లు మంజూరు చేశామన్నారు. 25 ఎకరాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఇలాంటి పాఠశాలలు భవిష్యత్ తరాలకు ఎంతగానో దోహదపడుతా యని చెప్పారు. మహిళల ఆర్థిక అభివృద్ధికి వడ్డీ లేని రుణాలు అందజేశామన్నారు. ఏడాదిలోనే రూ.21 వేల కోట్ల రుణాలు అందించిన ఘనత కాంగ్రెస్‌దేనని తెలిపారు. లోవోల్టేజ్ సమస్య పరిష్కారానికి విద్యుత్ సబ్ స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నట్టు వివరించారు. జనాభా ప్రాతిపదికన బహుజనుల రిజర్వేషన్ 42 శాతానికి పెంచుతూ ప్రభుత్వ తీర్మానాన్ని కేంద్రానికి పంపించామన్నారు. కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా ఆమోదం తెలుపుతుందని ఆశిస్తున్నామని తెలిపారు.

స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ.. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. కోటపల్లి ప్రాజెక్టు అభివృద్ధికి రూ.90 కోట్లు మంజూరైనట్టు



తెలిపారు. ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. సంక్షేమ పథకాలు పొందేందుకు రేషన్ కార్డు ఎంతగానో దోహదపడుతుందన్నారు. రాష్ట్రంలో 75 వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత తమ ప్రభుత్వానిదేనని చెప్పారు. వికారాబాద్ నుంచి తాండూర్ వరకు రూ.63 కోట్లతో రోడ్ల నిర్మాణాలు చేపట్టామన్నారు. ప్రభుత్వ చీఫ్‌విప్ పట్నం మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. వికారాబాద్ జిల్లాలో కొత్తగా 22,503 రేషన్ కార్డులు మంజూరైనట్టు తెలిపారు. తాండూరు నియోజకవర్గ అభివృద్ధికి మరిన్ని నిధులు కావాలని ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మంత్రులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, ఎస్పీ నారాయణరెడ్డి, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ హార్స్ చౌదరి, ఎలక్ట్రిసిటీ ఎస్‌సీ రవి కుమార్, ఇతర అధికారులు, నాయకులు పాల్గొన్నారు

## బీసీ బిల్లు కోసం 72 గంటల నిరాహారదీక్ష



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించడంతో పాటు విద్య, ఉద్యోగ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం 72 గంటల పాటు నిరాహార దీక్ష చేయనున్నట్టు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రకటించారు. మంగళవారం హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో యునైటెడ్ ఫూలే ఫ్రంట్, బీసీ సంఘాల నాయకులతో కలిసి ఆమె మీడియా సమావేశంలో మాట్లాడారు. ఆగస్టు 4 ఉదయం 11 గంటల నుంచి 7వ తేదీ ఉదయం 11 గంటల వరకు ఇందిరాపార్క్‌లోని ధర్నాచౌక్‌లో నిరాహార దీక్ష చేస్తానని తెలిపారు. తెలంగాణ జాగతి, యూపీఎఫ్ చేసిన పోరాటాలకు దిగివచ్చే రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ, కౌన్సిల్‌లో బీసీల కోసం రెండు వేర్వేరు బిల్లులు ప్రవేశపెట్టి ఆమోదించిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వద్దకు అఖిలపక్షాన్ని తీసుకెళ్తామని అప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందే కానీ ఇంతవరకు ఆ ప్రయత్నం చేయలేదన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఢిల్లీలో నిర్వహించిన ధర్నాను ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీనే పట్టించుకోలేదని ఎద్దేవా చేశారు. మళ్లీ కాంగ్రెస్ ధర్నా చేస్తాననడం వంచించడమేనని తెలిపారు. హైకోర్టు ఆదేశాల మేరకు గడువులోగా స్థానిక ఎన్నికలు నిర్వహించడం ఎంత ముఖ్యమో బీసీలకు రిజర్వేషన్ కోటా పెంచడం కూడా అంతే ముఖ్యమని కవిత అభిప్రాయపడ్డారు. రాష్ట్ర క్యాబినెట్ ఆమోదించిన సవరణ బిల్లుకు గవర్నర్ ఆమోదం తెలపకుంటే, రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఎందుకు న్యాయపోరాటం చేయలేదని ప్రశ్నించారు. ఇదే పరిస్థితి ఎదురైన తమిళనాడు ప్రభుత్వం న్యాయపోరాటం చేసి రిజర్వేషన్లు సాధించుకున్న విషయాన్ని కవిత ఈ సందర్భంగా ఉదహరించారు. ఆర్డినెన్స్ విషయంలో ఎందుకు న్యాయపోరాటం చేయడం లేదో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని కవిత డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల పెంపునకు బీజేపీ అడ్డు తగులుతోందని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రపతి బిల్లుకు ఆమోదం తెలపకపోతే మరోసారి శాసనసభ, శాసనమండలి ఆ బిల్లులకు ఆమోదం తెలిపి అమలు చేసుకోవచ్చని కవిత సూచించారు. బీసీ రిజర్వేషన్లు పెంచి అమలు చేసుకునేందుకు ఎన్నో అవకాశాలున్నా కేవలం పీఎం నరేంద్రమోడీని రక్షించేం దుకే సీఎం రేవంత్ రెడ్డి కేంద్రంపై ఒత్తిడి తేవడం లేదని ఆరోపించారు. బీజేపీతో ఉన్న ఒప్పందంతోనే రేవంత్ సర్కార్ కోర్టుకు వెళ్లడం లేదని దుయ్యబట్టారు. కేంద్రంపై ఒత్తిడి పెంచాలంటే వెంటనే హైకోర్టు, సుప్రీం కోర్టులో పిటిషన్లు దాఖలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఢిల్లీకి వెళ్లి ధర్నా చేస్తాం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు రావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అంటున్నారనీ, ఢిల్లీలో ధర్నా అంటే అదేమైనా సత్రం భోజనమా అని ప్రశ్నించారు. మంత్రి పొన్నం బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఉమ్మడి రాష్ట్రంలో అంబేద్కర్ విగ్రహ సాధన కోసం 72 గంటల నిరాహార దీక్ష చేస్తే అప్పటి కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వం దిగివచ్చిందని ఆమె గుర్తుచేశారు. బీసీ బిల్లుల కోసం అదే తరహాలో నిరాహారదీక్ష చేస్తానని స్పష్టం చేశారు. నిరాహార దీక్షకు అనుమతి ఇవ్వకుంటే ఎక్కడ ఉంటే అక్కడే నిరాహారదీక్షకు చేస్తానని తెలిపారు. ఈ సమా వేశంలో యూపీఎఫ్ కన్వీనర్ బొల్ల శివశంకర్, కో ఆర్డినేటర్ ఆలకుంట హరి, తెలంగాణ జాగృతి, యూపీఎఫ్ నాయకులు నవీన్ ఆచారి, కొట్టాల యాదగిరి, పూసల శ్రీనివాస్, కుమారస్వామి, నరేశ్, మాధవి, వరలక్ష్మి, రామ్ కోటి, విజయేంద్ర సాగర్, లలితా యాదవ్, గౌరిగె నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణానికే తొలి ప్రాధాన్యత

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: పర్యావరణ పరిరక్షణకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలనీ, ప్రభుత్వం చేపట్టే ప్రతి అభివృద్ధి పనిలోనూ ఇది కనిపించాలని సీఎం ఏ రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖపై మంగళవారంనాడిక్కడి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. హైదరాబాద్ సిటీలో కాలుష్య నివారణా చర్యల్ని చేపట్టాలని అధికారుల్ని ఆదేశించారు. ఢిల్లీ, ముంబయి, చెన్నై వంటి నగరాల్లో ప్రజలు కాలుష్యంతో పడుతున్న ఇబ్బందుల్ని వివరించారు. కోర్ సిటీలోని కాలుష్యకారక పరిశ్రమలను ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) బయటకు తరలించాలని ఆదేశించారు. వచ్చే 25 ఏండ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలని చెప్పారు. దీనికోసం ఢిల్లీ, ముంబయి, చెన్నై వంటి నగరాల్లోని సమస్యలపై అధ్యయనం చేసి, నివేదిక ఇవ్వాలని కోరారు. అండర్‌గ్రౌండ్ డ్రయినేజీ, అండర్‌గ్రౌండ్ కేబులింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. దీనికోసం ఆయా శాఖలు సమగ్ర డీపీఆర్‌లు తయారు చేయాలని సూచించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించాలనీ, నిర్మాణ రంగ వ్యర్థాలను నగరాల్లో ఎక్కడపడితే అక్కడ డంప్ చేయకుండా చూడాలని చెప్పారు. ఉద్దేశపూర్వకంగా అలాంటి పనులు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఓఆర్ఆర్ పరిధిలోని వారసత్వ కట్టడాల సంరక్షణ, వాటిని పర్యాటక ప్రదేశాలుగా తీర్చిదిద్దేందుకుగానూ కులీకుతుబ్ షాహీ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) మార్గదర్శకాలను సవరించి, దాన్ని విస్తరింపచేయాలని ఆదేశించారు. హైదరాబాద్ పాతబస్తీలో మెట్రోరైల్ పనుల పురోగతిని కూడా ఆయన సమీక్షించారు. ఈ ప్రాజెక్ట్ కోసం అవసరమైన నిధుల్ని ఇప్పటికే విడుదల చేసినందున పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. మెట్రో ఇతర ఫేజ్‌ల అనుమతులు, తదితర విషయాల్లో జాప్యాన్ని సహించేదిలేదని హెచ్చరించారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖతో సమన్వయం చేసుకుంటూ త్వరగా పనుల్ని పూర్తిచేయాలని చెప్పారు. సికింద్రాబాద్ ప్యారడైజ్ జంక్షన్ నుంచి శామీర్‌పేట ఓఆర్ఆర్ వరకు ఎలివేటేడ్ కారిడార్ పనుల్ని వేగవంతం చేయాలని ఆదేశించారు. మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్‌లో హిమాయత్‌సాగర్ నుంచి గాంధీసరోవర్ వరకు పనుల్ని వేగవంతం చేయాలని చెప్పారు. అలాగే ఓఆర్ఆర్ నుంచి మూసీ వైపు వచ్చే క్రమంలో కొత్వాల్‌గూడ జంక్షన్‌లో మూసీ రివర్ ఫ్రంట్‌కు ప్రతీకగా ఇండియా గేట్, గేట్ వే ఆఫ్ ఇండియా, చార్మినార్ వంటి ఓ ల్యాండ్ మార్క్‌ను నిర్మించాలని సీఎం



సూచించారు. మూసీపైన బ్రిడ్జి కమ్ బ్యారేజీలకు ప్రణాళికలు రూపొందించాలనీ, అనుమతులు, నిబంధనల విషయంలో తగు జాగ్రత్తలు వహించాలని చెప్పారు. నెహ్రూ జూ పార్క్, మీరాలం ట్యాంక్ అభివృద్ధి పనుల పురోగతిపైనా సమీక్షించారు.

మీరాలం ట్యాంక్ ఎదుట ఏర్పాటు చేసిన సివరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు (ఎస్టీపీ) వాటి సామర్థ్యానికి అనుగుణంగా పని చేసేలా చూడాలని చెప్పారు. జూ పార్క్, మీరాలం ట్యాంక్ సమీపంలో పర్యాటకులు బస చేసేందుకు వీలుగా అధునాతన వసతులతో హౌటల్ నిర్మించాలనీ, అక్కడి నుంచి చూస్తే హైదరాబాద్ నగరం మొత్తం కనిపించేలా ఉండేలా టవర్ల తరహా నిర్మాణాలు చేపట్టాలని ప్రతిపాదించారు. దీని సాధ్యాసాధ్యాలపై అధ్యయనం చేయాలన్నారు. సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి జయేష్‌రంజన్, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్‌రాజ్, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి (హెచ్‌ఎండీఏ) కార్యదర్శులు ఇలంబర్తి, టి.కె.శ్రీదేవి, హెచ్‌ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, ఎఫ్‌సీడీఏ కమిషనర్ కే.శశాంక, వాటర్‌బోర్డు ఎమ్‌డీ అశోక్‌రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మయాంక్ మిట్టల్, మెట్రో రైలు ఎమ్‌డీ ఎన్వీఎస్ రెడ్డి, ఎమ్ఆర్‌డీసీఎల్ ఎమ్‌డీ ఈవీ నరసింహారెడ్డి, జేఎండీ గౌతమి తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగంలో పారదర్శకతకు ప్రాధాన్యం

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తోందనీ, సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లోని అన్ని పాఠశాలల్లో ప్రవేశాలన్నీ మెరిట్ ఆధారంగా జరుగుతున్నాయని టీజీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్ కార్యదర్శి డాక్టర్ విఎస్ అలుగు వర్షిణి స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని డీఎస్‌ఎస్ భవన్‌లో ఆమె విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..సాంఘిక సంక్షేమ గురుకులాల్లో ఐదో తరగతి నుంచి తొమ్మిదో తరగతి వరకు అన్ని సీట్లు ఇప్పటికే భర్తీ అయ్యాయని తెలిపారు. ప్రామాణికమైన పరీక్షల ద్వారా తయారైన మెరిట్ జాబితాల ప్రకారమే ఎంపికలు జరిగాయని వివరించారు. "తల్లిదండ్రులు ఎవరూ మోసపోవద్దు. సీటు కోసం ఎవరికైనా డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదు. ఎవ్వరూ సీటు కల్పించలేరు, మెరిట్‌కు మాత్రమే సీటు దక్కుతుందని" అని ఆమె స్పష్టం చేశారు. ఖాళీగా ఉన్న ఇంటర్మీడియట్ కోర్సులకు జులై 31న స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్టు తెలిపారు. బుధవారం నుంచి అధికారిక వెబ్‌సైట్‌లో ఖాళీ సీట్ల జాబితా ఉంచుతామని చెప్పారు. అభ్యర్థులు దరఖాస్తు చేసేటప్పుడు పదో తరగతి మార్కుల మెమో, బర్త్ సర్టిఫికెట్ లేదా



ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్, కులం, ఆదాయ ధృవీకరణ పత్రాలను సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. ఆదాయ పరిమితి గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.5 లక్షలు, పట్టణాల్లో రూ.2 లక్షల లోపుగా ఉండాలని సూచించారు. సీబీఎస్‌ఈ, ఐసీఎస్‌ఈ సహా ఇతర గుర్తింపు పొందిన బోర్డుల విద్యార్థులు కూడా అర్హులేనని తెలిపారు. ప్రవేశాల విధానంలో 75 శాతం సీట్లు ఎస్సీ విద్యార్థులకు, 25 శాతం ఇతర వర్గాలకు కేటాయించినట్టు వెల్లడించారు. మెరిట్ ప్రకారం అర్హులైన వారికీ ప్రాతినిధ్యం కల్పించడమే తమ లక్ష్యమని ఆమె వివరించారు. ప్రత్యేక పరిస్థితుల్లో అర్హత ఉన్న విద్యార్థులకు మాత్రమే, సంబంధిత జిల్లా స్థాయి కమిటీల అనుమతి మేరకు అవసరమైన ధృవపత్రాలతో ప్రవేశాలు కల్పిస్తామని చెప్పారు. సంక్షేమ గురుకులాల్లో విద్యార్థులకు ఆహార సరఫరా వ్యవస్థలో సంస్కరణలు చేపట్టినట్టు వెల్లడించారు. పిల్లలకు నాణ్యమైన, పోషకాహార భోజనాలు అందించేందుకు కేంద్రీకృత కొనుగోలు విధానాన్ని ( సెంట్రలైజడ్ ప్రొక్యూర్మెంట్ పాలసీ ) రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తామని తెలిపారు. కొత్త విధానంలో జిల్లా కలెక్టర్ల సమక్షంలో, జిల్లా కొనుగోలు కమిటీల పర్యవేక్షణలో డైట్ ప్రొవిజన్స్, కూరగాయలు వంటి వస్తువులు జిల్లా స్థాయిలో కొనుగోలు చేస్తారన్నారు. మాంసం వంటి వస్తువుల కోసం మండల స్థాయిలో టెండర్లు నిర్వహిస్తారనీ, అర్హత కలిగిన టెండర్లలో లాటరీ విధానాన్ని అనుసరించి విక్రేతల ఎంపిక జరుగుతుందని తెలిపారు. కొనుగోలు ప్రక్రియలో స్థానిక మహిళా సంఘాలు, మండల మహిళా సమాఖ్యలు, యువజన సంఘాలను భాగస్వాములుగా చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు.

## ఖమ్మంలో బీజేపీ ఫ్లాప్ షో



ఖమ్మం :అమృత్ తెలంగాణ: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుని హౌదాలో తొలిసారి మంగళవారం ఖమ్మం వచ్చిన నారప్పరాజు రామచంద్రరావు పర్యటన పేలవంగా సాగింది. కార్యకర్తల సమ్మేళనానికి హాజరైన ఆయనకు పట్టుమని పదిమంది కూడా ర్యాలీగా వెళ్లి స్వాగతం పలుకలేదు. రాష్ట్రస్థాయిలో ఆ పార్టీలో ఎన్ని విభేదాలున్నాయో ఇక్కడ అంతకు ఒకటి, రెండు గ్రూపులు అదనంగానే ఉన్నాయి. కేంద్రమంత్రులు బండి సంజరు, కిషన్‌రెడ్డితో పాటు ఎంపీ ఈటల రాజేందర్ గ్రూపులకు తోడు పొంగులేటి సుధాకర్‌రెడ్డికి కూడా ఇక్కడ గ్రూపులు ఉన్నాయి. ఇక వీరు కాకుండా మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ తరపున పోటీ చేసి ఓడిన తాండ్ర వినోద్‌రావు, మాజీ అధ్యక్షులు దేవకి వాసుదేవరావు, గెల్లా సత్యనారాయణ, ప్రస్తుత జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు.. ఇలా ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా ఆ పార్టీ పరిస్థితి జిల్లాలో ఉంది. ఈ గ్రూపులన్నీ అధ్యక్షుని పర్యటనలో అంటీముట్టనట్టుగా ఉండటం గమనార్హం. ముఖ్యంగా ఈటల రాజేందర్ అనుయాయులుగా చెప్పుకునే నేతలు పలువురు అధ్యక్షుని పర్యటన వైపు కన్నెత్తయినా చూడలేదని గుసగుసలు వినిపించాయి. మిగతా నాయకత్వం కూడా ఈ పర్యటనపై పెదవి విరుపుతోనే ఉండటం కనిపించింది. కార్యకర్తల కన్నా కార్లు ఎక్కువగా కనిపించడం గమనార్హం.


యూరియా కొరతను రాష్ట్రప్రభుత్వంపై నెట్టే యత్నందేశవ్యాప్తంగా వ్యవసాయానికి సరిపడా ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిది. కానీ దీని విషయంలో కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతోందనే ఆరోపణలు ఉన్నాయి. బీజేపీ పాలిత రాష్ట్రాలకు సరిపడా ఎరువులు సరఫరా చేస్తున్న మోడీ ప్రభుత్వం ఆపార్టీయేతర ప్రభుత్వాలున్న రాష్ట్రాలకు అరకొర ఎరువులు సరఫరా చేస్తున్న విషయం విదితమే. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, తెలంగాణ రైతుసంఘం నేతలు అనేక పర్యాయాలు స్పందించారు. కానీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఈ విషయాలను విస్మరించి ఖమ్మంలో నిర్వహించిన కార్యకర్తలసమ్మేళనంలోచేసినప్రసంగంహాస్యాస్పదంగా ఉందనే వ్యాఖ్యలు వినిపించాయి.

# నూతన రేషన్ కార్డుల ను అందజేసిన ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్....

## గత ప్రభుత్వం ఇవ్వని రేషన్ కార్డులను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పేదవాడికి అందించడం చాలా సంతోషకరం.....



లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను అందజేస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్




ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియం చేసుకోవాలి ఎమ్మెల్యే రామారావు పటేల్

నిర్మల్ జిల్లా కుభీర్ జూలై 29 అమృత్ తెలంగాణ కుబేర్ మండల కేంద్రంలోని రైతు వేదిక నందు నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ. దేశంలో సన్న బియ్యం పంపిణీ చేసిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. నియోజక వర్గంలో అర్హులైన పేదవారికి ఆహార భద్రత కల్పించి, ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలను అందజేసేందుకు కృత నిశ్చయంతో ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రతి లబ్ధిదారుడు రేషన్ కార్డును భద్రపరచుకోవాలని, ప్రతి సంక్షేమ పథకానికి ఇది ఉపయోగంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

# ప్రభుత్వ బడుల బలోపేతమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్న... ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ ....




విద్యార్థినులతో ఎమ్మెల్యే రామారావు పటేల్




ఎమ్మెల్యేలను శాలువాతో సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

నిర్మల్ జిల్లా కుభీర్ జూలై 29 అమృత్ తెలంగాణ కుబేర్ మండలంలోని దార్ కుబీర్ గ్రామంలో పాఠశాల భవన ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్.లి ప్రభుత్వ బడుల బలోపేతమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే అన్నారు.రూ. 52.20 లక్షలతో మన ఊరు-మన బడిలి పథకంలో నూతనంగా నిర్మించిన పాఠశాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువే విద్యార్థులకు నాణ్యమైన విద్యఅందించాలని ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే సూచించారు. సకల సౌకర్యాలు కలిగిన ప్రభుత్వ పాఠశాలలో తల్లిదండ్రులు తమ పిల్లలను చదివించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు ప్రయోజకులై ఉన్నత స్థాయిలో ఉద్యోగాలు సాధించారని పేర్కొన్నారు. నాగుల పంచమి పురస్కరించుకొని పాఠశాల విద్యార్థినులు నాగుల పంచమి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు.

# కొత్త రేషన్ కార్డులతో ప్రభుత్వ పథకాలు మరింత మెరుగ్గా అమలవుతాయి: -జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.





అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ కార్డుల ద్వారా ప్రభుత్వ పథకాలన్నీ మరింత మెరుగ్గా ప్రజలకు చేరుతాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. మంగళవారం మామడ మండల కేంద్రంలోని రైతు వేదికలో నూతన రేషన్ కార్డులను నిర్మల్ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి తో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, చాలా ఏళ్ల తర్వాత నూతన రేషన్ కార్డులు లబ్ధిదారులకు చేరడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. ఈ రేషన్ కార్డుల ద్వారా ప్రభుత్వం అర్హులైన వారందరికీ నాణ్యమైన సన్నబియ్యాన్ని అందిస్తుందని అన్నారు. రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. ఇప్పటికినీ ఎవరైనా నూతన రేషన్ కార్డుల కొరకు దరఖాస్తులు చేసుకోవచ్చని పేర్కొన్నారు. మామడ మండలానికి సంబంధించి 660 నూతన రేషన్ కార్డులు మంజూరు కాగా, 920 రేషన్ కార్డులలో కుటుంబసభ్యుల పేర్లు అదనంగా చేర్చడం జరిగినట్లు తెలిపారు. రేషన్ కార్డులు మంజూరైన ప్రజలందరికీ వారి గ్రామపంచాయతీలలో లబ్ధిదారులకు అధికారులు అందజేస్తారని అన్నారు. నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాలలో నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, నూతన రేషన్ కార్డుల పంపిణీ తో మరింత మంది ప్రజలు ప్రభుత్వ పథకాలను పొందగలుగుతారని అన్నారు. ఎన్నో ఏళ్ల నిరీక్షణ తర్వాత నూతన రేషన్ కార్డులు మంజూరయ్యాయని అన్నారు. పేద ప్రజలకు రేషన్ బియ్యాన్ని అందిస్తున్నందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు ఈ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా ఆదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్, పౌరసరఫరాల అధికారి రాజేందర్, తహసిల్దార్ శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది, రేషన్ కార్డుల లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# లైసెన్స్డ్ సర్వేయర్ శిక్షణార్థుల ప్రాక్టికల్ పరీక్షల పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ జిల్లాలో లైసెన్స్డ్ సర్వేయర్ శిక్షణలో భాగంగా రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న ప్రాక్టికల్ పరీక్షలను జిల్లా కలెక్టర్ రాజర్షి షా మంగళవారం ఏరోడ్రం మైదానంలో సందర్శించి, శిక్షణా కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, శిక్షణకు హాజరైన 155 మంది అభ్యర్థులను రెండు బృందాలుగా విభజించి, ఉదయం 9:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అభ్యర్థులు భవిష్యత్తులో నాణ్యమైన సర్వే సేవలు అందించేలా శిక్షణా విధానం రూపొందించబడిందని ఆయన పేర్కొన్నారు. ప్రయోజనదాయకమైన , ప్రయోగాత్మకంగా ఉండేలా శిక్షణ ప్రణాళిక రూపొందించబడిందని కలెక్టర్ పేర్కొంటూ, శిక్షణార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సంబంధిత శిక్షణాధికారులు, టెక్నికల్ స్టాఫ్ , ఇతర అధికారులు కలెక్టర్‌ను శిక్షణా కార్యక్రమ వివరాలపై వివరించారు

# పాలుపోసి.. ప్రణమిల్లి.. నాగదేవతకు నీరాజనం....

## నాగదేవత పూజల్లో పాల్గొన్న ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు ...

నిర్మల్ జిల్లా జూలై 29 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లా ప్రజలు శ్రావణ మాసంలో వచ్చే నాగుల పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు భైంసా పట్టణంలోని మంజ్రి రోడ్డు ప్రక్కన ప్రసిద్ధి చెందిన నాగదేవత ఆలయాన్ని దర్శించుకొని పుట్ట వద్దకు వెళ్లి నాగదేవతకు పసుపు, కుంకుమలతో అభిషేకం చేసి, పాలు పోసి, భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించిన పవార్ రామారావు పటేల్.అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఫర్టిలైజర్ దుకాణాల్లో అందుబాటులో ఉన్నఎరువులను స్టాక్ బోర్డుల్లో ప్రదర్శించాలి -జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.





రిజిస్టర్ ని పరిశీలిస్తున్న జిల్లా పాలన అధికారి అభిలాష అభినవ్

అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ : ఫర్టిలైజర్ దుకాణాల్లో అందుబాటులో ఉన్న ఎరువుల వివరాలన్నీ రైతులకు తెలిసేలా స్టాక్ బోర్డుల్లో ప్రదర్శించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. మంగళవారం మామడ మండలంలో గల గ్రోమోర్ ఎరువుల దుకాణాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా దుకాణానికి సంబంధించిన వివరాలు కంప్యూటర్లో పరిశీలించారు. క్రయ విక్రయాలకు సంబంధించి రసీదు పుస్తకాలను తనిఖీ చేశారు. దుకాణంలో అందుబాటులో ఉన్న యూరియా, ఎరువులు, ఇతర పురుగుల మందుల వివరాలను ఎరువుల దుకాణ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు గుర్తింపు పొందిన సంస్థలు తయారు చేసే నాణ్యమైన ఎరువులు, పురుగుల మందులను మాత్రమే విక్రయించాలని పేర్కొన్నారు. రైతులకు వారు వేసిన పంటను బట్టి, భూసారాన్నిబట్టి తగిన మోతాదులో అవసరమైనన్ని ఎరువులను ఇవ్వాలన్నారు. జిల్లాలో తగినంత యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. యూరియా, ఇతర ఎరువుల క్రయవిక్రయాలకు సంబంధించిన వివరాలన్నీ జాగ్రత్తగా పొందుపరచాలని సూచించారు. గడువు ముగిసిన పురుగుల మందులను ఎట్టి పరిస్థితుల్లో విక్రయించవద్దని తెలిపారు. ఈ తనిఖీలో వ్యవసాయ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బీజేపీ రెండు ఒకటే: రామన్న



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి జోగు రామన్న



: హాజరైన బిఆర్ఎస్ కార్యకర్తలు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని, ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని మాజీ మంత్రి జోగురామన్న పిలుపునిచ్చారు. మంగళవారం అదిలాబాద్ జిల్లా కేంద్రం బీఆర్ఎస్ కార్యాలయంలో రూరల్ మండలం పార్టీ నాయకుల సమీక్ష నిర్వహించారు. కాంగ్రెస్, బీజేపీ రెండు పార్టీలు ఒకటేనని మాజీ మంత్రి ఆరోపించారు. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందని పేర్కొన్నారు.

# జైనథ్ మండలం లోని పశు వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా.





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి మంగళవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా జైనథ్ మండలం లోని పశు వైద్య శాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా కార్యాలయ పనితీరును, పశువైద్యుల హాజరు, ఔషధాల నిల్వలు, రోగ నిర్ధారణ పరికరాల వినియోగం, రికార్డ్ నిర్వహణ వంటి అంశాలను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "ప్రభుత్వ పశువైద్య సేవలు సమర్థంగా, సమయానికి అందుబాటులో ఉండాలని రైతులుపశుపాలకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలని ఆన్నారు ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి పశువులకు ఎలా వైద్యం చేస్తున్నారో ప్రత్యక్షంగా పరిశీలించి, మండల పశు సంపద వివరాలు , మందుల కొరత ఉందని తెలుసుకొని మందుల కొరత లేకుండ వారం రోజుల్లో అందుబాటులో ఉంచుతామని రైతులకు తెలిపారు. ఈ సందర్భంగా పశు వైద్య శాల అధికారుల పనితీరును అభినందించారు .. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ స్రవంతి, అసిస్టెంట్ కంపౌండర్ ముజిద్ ఖాన్ , ఎంపీ ఓ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ లబ్ధి కోసమే కాంగ్రెస్ పై విమర్శలు



అమృత్ తెలంగాణ ఖానాపూర్ న్యూస్ ఆదివాసీ కాంగ్రెస్ పార్టీ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద్ నాయక్ బిజెపి బీఆర్ఎస్ నాయకులు రాజకీయ లబ్ధి కోసం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేస్తున్నారాని ఆదివాసి కాంగ్రెస్ నిర్మల్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద్ నాయక్ అన్నారు. టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ తమ పాలనలో నీ తప్పులను తన చేతగానితనాన్ని ప్రస్తుత ప్రభుత్వంపై వేయాలని చూస్తున్నారన్నారు మేడిగడ్డ ప్రాజెక్టు కొంగుబాటుకు పగుళ్లకు కాంగ్రెస్ నాయకుల కారణమంటూ కేటీఆర్ చేసిన విమర్శలను గోవింద నాయక్ ఎదవ చేశారు అదేవిధంగా కేటీఆర్ ఇటీవల భాజపా నాయకుడు సీఎం రమేష్ వద్ద ఓ సామాజిక వర్గంపై బూతులు మాట్లాడుతూ విమర్శించడానికి ఆయన మంగళవారం బీసీల అభివృద్ధికి 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంటు ఆమోదం కోసం పంపించిందన్నారు అయితే ఈ విషయంలో ఎక్కడ కాంగ్రెన్ పార్టీకి ఆదరణ పెరుగుతుందోనని భావించిన భాజపా నాయకుడు బిసి రిజర్వేషన్లపై కూడా విమర్శలకు దిగడం వారి అజ్ఞానానికి నిదర్శనంగా నిలుస్తుంది అన్నారు కేంద్రమంత్రి స్థాయిలో ఉన్న బండి సంజయ్ సైతం తన అజ్ఞానాన్ని బయట పెట్టుకున్నారన్నారు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే ముస్లింమ్స్ లకు లబ్ధి చేకూరుతుందని చెప్పడాన్ని తిరస్కరించారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై యూరియాను బ్లాక్ మార్కెటింగ్ చేయాలని చూస్తుందన్న భాజపరాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు మాటలను గోవింద నాయక్ ఖండించారు యూరియా బ్లాక్ మార్కెటింగ్ను కాంగ్రెస్ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ జరగనీయదని అదే జరిగితే దోషులపై కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు రాష్ట్రంలోని రైతులందరికీ యూరియాను అందుబాటులో ఉంచుతుందని పేర్కొన్నారు

## భీంపూర్ లో లబ్ధిదారులకు ఆహార భద్రత కార్డులను పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా, బోథ్ నియోజక వర్గం శాసన సభ్యులు అనిల్ జాదవ్





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : మంగళవారం మధ్యాహ్నం భీంపూర్ మండలం లోని రైతు వేధికలో ఏర్పాటు చేసిన కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా, బోథ్ నియోజక వర్గం శాసన సభ్యులు అనిల్ జాదవ్ ముఖ్య అతిధులుగా పాల్గొని లబ్దిదారులకు రేషన్ కార్డుల పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రేషన్ కార్డుల కొరకు ప్రజలు గత పదేళ్లుగా ఎదురుచూస్తున్న నేపథ్యం లో ఈ నెల 24 నుండి ఆడిషన్స్, కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నదని ఆగస్టు వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు.

బోథ్ శాసన సభ్యులు మాట్లాడుతూ

అర్హులైన ఆడిషన్స్ కొత్త రేషన్ కార్డులు వివిధ గ్రామాల 200 మంది లబ్ధి దారులకు రేషన్ కార్డుల పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రేషన్ కార్డులు ఉంటేనే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయనే అపోహ ఉండకూడదని అన్నారు. అనంతరం వన మహోత్సవం లో భాగంగా కేజీబీవీ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి,RDO స్రవంతి,DSO వాజిత్ ఆలీ ,MRO నలందా ప్రియ , తదితరులు పాల్గొన్నారు.



భీంపూర్ మండలం లోని అంగన్వాడి కేంద్రం, pacs కేంద్రం ను మంగళవారం సందర్శించి చిన్నారుల హాజరును , యూరియా స్టాక్ వివరాలను పరిశీలించిన జిల్లా పాలనాధికారి రాజర్షి షా.

## లబ్ధిదారుల గ్రామలకు వెళ్లి కల్యాణ లక్ష్మీ షాధి ముభారక్ చెక్కులు పంపిణీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్.





ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ జూలై 29 మండలంలోని అమ్మక్కపేట, డబ్బా,వర్షకొండ, కోమటి కొండాపూర్, ఎర్దండి,కొజన్ కొత్తూర్, ములరాంపూర్,బర్దిపూర్, వేములకుర్తి, యమపూర్,తిమ్మాపూర్, గోధుర్,ఇబ్రహీంపట్నం గ్రామాలకు వెళ్లి 4,204,872/- నలపై రెండు లక్షల నాలుగు వేళ ఎనిమిది వందల డెబ్బై రెండు రూపాయలు విలువగల 42 కళ్యాణ లక్ష్మీ షాధి ముబారక్ చెక్కులను గ్రామాలకు వెళ్లి లబ్ధిదారులకు అందించిన కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..

కెసిఆర్ ఆడబిడ్డకు పెళ్లి చేస్తే తల్లిదండ్రులకు కష్టం కాకుండా ప్రారంభించినటువంటి కల్యాణ లక్ష్మి చెక్కులను అందించారు..

వర్షం కారణంగా లబ్ధిదారులకు కష్టం కాకూడదని లబ్ధిదారుల ప్రతి గ్రామానికి వెళ్లి కల్యాణ లక్ష్మీ చెక్కులను అందించారు..

కెసిఆర్ ఒక మేనమామ లాగా కళ్యాణ లక్ష్మి పథకాన్ని ప్రారంభించి ఇప్పటికీ అదే లక్ష రూపాయలు అందజేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇస్తానన్న తులం బంగారం ఇవ్వట్లేదని పేర్కొన్నారు.. గ్రామాలకు వెళ్ళినప్పుడు రైతులు వచ్చి 10 సంవత్సరలలో రాని కష్టం ఈ 20 నెలలో వచ్చిందని ఆఖరికి యూరియా కూడా సరిగ్గా కాంగ్రెస్ ప్రభుత్వం అందజేయలేకపోతున్నారని తెలిపారు అన్నారు పాసుబుక్ కు ఒక బస్తా యూరియా ఇస్తున్నారని యూరియా కొనాలంటే ముందు జింక్ కొనాలని కండిషన్ లు పెడుతున్నారని.. సబ్సిడీ ఇచ్చి రైతులను ఆదుకోకుండా కష్టపేడుతున్నారని గడిచిన పది సంవత్సర కాలంలో కేసీఆర్ ప్రభుత్వంలో ఏ ఒక్క రైతు కూడా యూరియా కోసం క్యూ లైన్ లో వేచి ఉండలేదని తెలిపారు.. ఒక యూరియా బస్తా కోసం పొద్దున నుండి సాయంత్రం వరకు వేచి చూస్తే అక్కడ పొలంలో ఎవరు పని చేయాలని ఇక్కడ సమయం వృధా చేసుకోని అక్కడ డబ్బులు చెల్లించి పొలంలో వేరే వాళ్లతో పని చేయించాల్సిన కాలం వచ్చిందని.. అక్కడ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఏమో ఇస్తున్నామని ఇక్కడ సీఎం ఏమో బీజేపీ ప్రభుత్వం ఇవ్వట్లేదని ఒకరి మీద ఒకరు కాలం గడుపుతూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు.. రైతులపట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కొంచెం కూడా ధ్యాస లేదని రెండు పార్టీలు కలిసి రైతులను మోసం చేస్తున్నారని అన్నారు తెరాస ప్రభుత్వం ఉన్న పది సంవత్సరాలలో ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ లేదని కరెంటు మోటర్ ట్రాన్స్ఫార్మర్లు కాలిపోతున్న అడిగే నాథుడు లేదని తెలిపారు.. రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పై 100% ప్రజలు తిరగబడతారని తెలిపారు.. కెసిఆర్ మూడు నెలల ముందే రైతులకు కావాల్సినటువంటి యూరియా అందుబాటులో ఉంచేవారని తెలిపారు.. కాంగ్రెస్ పరిపాలన కాలంలో ఉన్న నాలుగు లక్షల స్క్వేర్ ఫీట్ గోడౌన్స్ ని కెసిఆర్ గడిచిన పదేళ్ల కాలంలో 24 లక్షల స్క్వేర్ ఫీట్ల గోడౌన్స్ గా చేశారని తెలిపారు.. అది రైతుల పట్ల కేసీఆర్ కి ఉన్న బాధ్యతా అని నీళ్లు, కరెంట్, ఎరువులు రైతుబంధు లాంటి పథకాలు ప్రారంభించి పెడితే వీళ్ళకు సరిగ్గా నడపడం కూడా చేతకావట్లేదని హైద్దేవా చేశారు. వచ్చే సాగు కోసమైనా యూరియా ఇతర వ్యవసాయ అవసరాలకు సంబంధించినటువంటి వాటిని అందుబాటులో ఉంచుకోవాలని రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలి అని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్నా 4000 పెన్షన్ ఇవ్వట్లేదని తులం బంగారం ఎక్కడని మహిళలు ప్రశ్నిస్తున్నారని దానికి ప్రభుత్వం సమాధానం తెలపాలని అన్నారు కార్యక్రమంలో తెరాస నాయకులు పాల్గొన్నారు..

## ఆహార భద్రత కార్డులనులబ్ధిదారులకు పంపిణీ .చేసిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదిలాబాద్ శాసన సభ్యులు పాయల్ శంకర్







అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆహార భద్రత కార్డుల పంపిణీ లో భాగంగా మంగళవారం జైనథ్ మండలం లోని శ్రీ లక్ష్మీ నారాయణ కళ్యాణ మండపం లో ఏర్పాటు చేసిన జైనథ్, బోరజ్, సాత్నాల, బేల మండలాల లబ్ధిదారులకు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదిలాబాద్ శాసన సభ్యులు పాయల్ శంకర్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆడిషన్స్ , కొత్త రేషన్ కార్డులు జైనథ్ 147, బోరజ్ 50, సాత్నాల 37, బేల 20 మొత్తం 254 కార్డులు కొంతమంది లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్, శాసన సభ్యులు రేషన్ కార్డుల పత్రాలను అందజేశారు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు లేని అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులను అందజేస్తుందని అన్నారు. సన్న బియ్యం, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు మహాలక్ష్మి పథకం అందించి ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం కల్పించి, మహిళలను కోటీశ్వరులు చేయాలన్న ప్రభుత్వ దృఢ సంకల్పాన్ని ముందుకు తీసుకెళ్లడానికి ఎన్నో కార్యక్రమాలు, అభివృద్ధి పనులు చేపడుతున్నదని అన్నారు. రేషన్ కార్డులలో పేర్లు నమోదు కాని వారు నమోదు చేయించుకోవాలని, రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని అన్నారు. ఎవరైనా చనిపోయిన లేదా రేషన్ కార్డులలో పేర్లు తప్పుగా నమోదై ఉంటే స్వచ్ఛందంగా వారి పేర్లు తీసివేయించాలని కోరారు. MLA మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా కృషి చేయాలని, ప్రభుత్వాలు అందించే పథకాలు లబ్ధి దారులకు చేకూరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నరసయ్య, ఆర్డీఓ స్రవంతి, సివిల్ సప్లయ్ అధికారి వాజిద్, మండలాల ఎమ్మార్వో తదితరులు పాల్గొన్నారు

## గ్రామస్థాయి నుంచి పార్టీనీ బలోపేతం చేయాలి - రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ తెలంగాణ రాష్ట ఇంచార్జ్ సుభాష్ యాకరన్




అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ నిర్మల్ జిల్లా కేంద్రంలో నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి రాష్ట్ర ఇంచార్జివర్యులు సుభాష్ యాకరణ్ గారు ముఖ్య అతిథిగా విచ్చేసి నియోజకవర్గ ప్రతి మండల ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది సుభాష్ యాకరణ్ మాట్లాడుతూ పార్టీ బలోపేతం కావాలంటే ముఖ్యంగా గ్రామాలలో రాజీవ్ పంచాయతీరాజ్ సంఘటన్ ద్వారా ప్రజల్లోకి వెళ్తూ, వారి సమస్యల్ని తెలుసుకొని ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలు తీర్చడం ద్వారా పార్టీ బలోపేతం అవుతుందని తెలిపారు ఆడే గజేందర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ స్థాయి నుండి పార్టీ బలోపేతానికి మన అందరం కృషి చేయాలని మరియు RGPRSలో పని చేయడం ఇది ఒక్క గొప్ప అవకాశం అని ఆసక్తి ఉన్నవారు మండల కన్వీనర్లుగా , గ్రామ కన్వీనర్లుగా పనిచేయాలని రానున్న రోజుల్లో వారికి పార్టీలో గాని ప్రజల్లోకానీ మంచి పేరు వస్తుందనీ తెలియజేశారు ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు

## నాగోబాను దర్శించుకున్న జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్

**నాగుల పంచమి సందర్భంగా సుప్రసిద్ధ ఆదివాసి దైవ క్షేత్రం కెస్లాపూర్ నాగోబా లో ఏర్పాటు చేసిన బందోబస్తును పరిశీలించిన జిల్లా ఎస్పీ.**

**నాగోబాను దర్శించి ప్రత్యేక పూజలు చేసిన జిల్లా ఎస్పీ, ఉట్నూర్ ఎఎస్పి**

**జిల్లా ఎస్పీని సన్మానించిన ఆలయ ధర్మకర్తలు**



అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ : నాగుల పంచమి సందర్భంగా ఆదిలాబాద్ జిల్లాలోని సుప్రసిద్ధ ఆదివాసి దైవ క్షేత్రం నాగోబా ఆలయాన్ని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ సందర్శించారు. పర్వదినం పురస్కరించుకొని భక్తుల రాక ఎక్కువగా ఉన్న గర్జన జిల్లా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి పర్యవేక్షించడం జరిగిందని తెలిపారు. మొదటగా ఆలయ ధర్మకర్తలు కమిటీ సభ్యులు ఆదివాసి పద్ధతిలో జిల్లా ఎస్పీకి ఆహ్వానం పలికారు. తదుపరి జిల్లా ఎస్పీ మరియు ఉట్నూరు ఎఎస్పీ నాగోబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజ ఈ కార్యక్రమాల అనంతరం ఆలయ కమిటీ సభ్యులు జిల్లా ఎస్పీకి మరియు ఉట్నూరు ఏఎస్పీకి శాలువాతో సత్కరించడం జరిగింది. తదుపరి బందోబస్తు నిర్వహిస్తున్న అధికారులతో జిల్లా ఎస్పీ జాతర నందు తిరిగి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చేసుకోకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. బందోబస్తు ప్రజలు పూర్తిగా భక్తులు వెళ్లిపోయేంతవరకు ఉంటుందని ఎలాంటి సహాయంకైనా డయిల్ 100 కు సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉట్నూరు ఎఎస్పీ కాజల్ సింగ్ ఐపిఎస్, ఉట్నూర్ సీఐ ఎం ప్రభాకర్, ఇంద్రవెల్లి ఎస్ఐ సాయన్న, ఎస్ఐ మనోహర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## న్యాయస్థానం ముందు లొంగిపోయిన బెదిరింపుల కేసులో నిందితుడు రోహిత్ షిండే.

**జిల్లాలో ఇదివరకే పలు కేసులలో కీలక నిందితుడిగా ఉన్న రోహిత్ షిండే**

**బెదిరింపులు, బ్లాక్మెయిలింగ్ చేసే వారి బాధితులు ఎవరైనా నిర్భయంగా జిల్లా పోలీసులను సంప్రదించవచ్చు.**

**14 రోజుల జ్యూడిషల్ రిమాండ్ లో జిల్లా జైలుకు తరలించిన న్యాయస్థానం.**

**ఆదిలాబాద్ ఒకటో పట్టణ సీఐ బి సునీల్ కుమార్**




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ నందు ఎగ్జిబిషన్ యజమానిని బెదిరించి డబ్బులు వసూలు చేసిన కేసు లో ప్రధాన నిందితుడు గా ఉన్న రోహిత్ షిండే ఈరోజు జిల్లా న్యాయమూర్తి ముందు లొంగి పోయాడని ఆదిలాబాద్ ఒకటవ పట్టణ సీఐ బి సునీల్ కుమార్ తెలియజేశారు. ఇతనిపై తాంసి, నేరడిగొండ పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు అయిన విషయం తెలిసినదే. ఇతను గత సంవత్సరం జరిగిన ఎగ్జిబిషన్ యజమానిని బెదిరించిన కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న విషయాన్ని తెలిపారు. పై కేసులో ఇతనిపై ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్లో 308 (2), 351 (2) బి.ఎన్.ఎస్ లతో క్రైమ్ నెంబర్ 436 లో ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో నిందితుడు గా ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. పట్టణంలో ఎవరైనా బెదిరింపులకు లేదా బ్లాక్మెయిలింగ్ కు పాల్పడిన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరిస్తూ, వారి బాధితులు ఎవరైనా ఉన్నా జిల్లా పోలీసు యంత్రాంగాన్ని నిర్భయంగా సంప్రదించాలని, పోలీసులు ఎల్లవేళలా అండగా ఉంటూ సహాయ సహకారాలు అందిస్తుందని బాధితులకు తక్షణ అందజేస్తుందని వివరించారు. జిల్లా న్యాయమూర్తి గారు 14 రోజుల జ్యూడీషియల్ రిమాండ్ కేటాయించగా జిల్లా జైలుకు తరలించడం జరిగిందని తెలిపారు.

## గిర్నూర్ లో వైద్య శిబిరం..



బజార్ హత్నూర్ :అమృత్ తెలంగాణ: మండలంలోని గిర్నూర్ గ్రామంలో మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కుర్సెంగే భీంరావ్ మాట్లాడుతూ వాన కాలంలో వచ్చే సీజనల్ వ్యాధులైన మలేరియా, టైపాయిడ్, డయేరియా పట్ల జాగ్రత్తగా ఉండాలని, పరిసరాల శుభ్రత, వ్యక్తి గత శుభ్రతలు పాటించి ఆరోగ్యం కాపాడుకోవాలని వ్యాధులు, వాటిలక్షణాలు, తీసుకోవల్సిన శ్రద్ధ, జాగ్రత్తలను రోగులకు అవగాహన కల్పించారు. వైద్య శిబిరం కు వచ్చిన రోగులకు బీపీ, షుగర్, జ్వరం, తదితర రోగాలకు పరీక్షలు చేసి తగు మందులు, మాత్రలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవిడర్ కళ్యాణి, హెల్త్ అసిస్టెంట్ శంకర్, ఆరోగ్య కార్యకర్తలు అనిత, ఆశా కార్యకర్త ద్రౌపాత, మణి, సునీత తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ తో అధిక లాభాలు..

ముధోల్ :అమృత్ తెలంగాణ: ఆయిల్ ఫామ్ సాగుతో రైతుల కు అధిక లాభాలు వస్తాయని బైంసా డివిజన్ ఉధ్యానావన అధికారి ఎస్ కే జావిద్ పాషా అన్నారు. మండలం లోని తరోడా గ్రామ రైతు వేదిక లో వ్యవసాయ ఉద్యాన, పట్టు పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఆయిల్‌పామ్ సాగుపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. ఆయిల్‌పామ్ సాగుకు ప్రభుత్వం సబ్సిడీలు అందిస్తోందని తెలిపారు. మొక్కలకు రాయితీతో పాటు, నాలుగేళ్లకు రూ. 4200 చొప్పున ఏటా అంతర, యాజమాన్య పంటల ఖర్చులకు ప్రభుత్వం అందిస్తుందన్నారు. డ్రిప్ ఇరిగేషన్‌కు ఎస్సీ, ఎస్టీలకు 100%, బీసీలకు 90% రాయితీలు అందిస్తోందని అన్నారు. ఆయిల్‌పామ్ సాగుతో 30 ఏళ్లు నికర ఆదాయం పొందవచ్చని, ఆసక్తి ఉన్న రైతులు ఎకరాకు 50 మొక్కలకు రూ. 1000 చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. కూరగాయ సాగు చేసే రైతులు విత్తన శుద్ధి పాటించాలని తద్వారా పురుగు మందుల ఖర్చులు తగ్గించుకోవచ్చని తెలియజేశారు. కూరగాయ రైతులు డ్రిప్పు మల్చింగ్ వంటి ఆధునిక పద్ధతులను ఉపయోగిస్తే కూలీల ఖర్చులను కూడా తగ్గించుకోవచ్చని సూచించారు .ఆసక్తిగల కూరగాయ సాగు చేసే రైతులు డ్రిప్పు పరికరాల కోసం దరఖాస్తులు చేసుకోవచ్చని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఇఓ రాణి, పంచాయతీ సెక్రెటరీ, రైతులు తదితరులు, పాల్గొన్నారు.

# మహిళల సమస్యల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి – జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్

రాబోయే ఎన్నికలకు ప్రతి ఒక్కరు పూర్తి సంసిద్ధంగా ఉండాలి.
పోలీస్ స్టేషన్ వర్టికల్స్ ను కచ్చితంగా అమలు చేయాలన్నారు.
ప్రతి వార్డుకు పోలీసు అధికారిని కేటాయించి విపిఓ విధానాన్ని అమలు చేయాలి.
రాత్రి సమయాలలో మరింత పటిష్టంగా గస్తీ నిర్వహిస్తూ నేరాల నియంత్రణ చేయాలి.
గంజాయి, పేకాట, మట్కా ఇలాంటివి జరగకుండా గట్టి చర్యలు చేపట్టాలి.
భార్య భర్తల సమస్యల పట్ల సున్నితంగా వ్యవహరిస్తూ బాధితులకు న్యాయం చేయాలి.
బాధితుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలి.
రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఎలాంటి పెండెన్సీ లేకుండా ఉండాలి.
ఉమెన్ పోలీస్ స్టేషన్, ఆదిలాబాద్ టు టౌన్ పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ.







అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ పట్టణంలో నేరాల అదుపులకు పటిష్టమైన చర్యలు చేపడుతూ గస్తీ పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఎలాంటి కార్యకలాపాలు జరగకుండా పర్యవేక్షించాలని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలియజేశారు. ఈరోజు ఆదిలాబాద్ పట్టణంలోని ఉమెన్ పోలీస్ స్టేషన్ మరియు ఆదిలాబాద్ టూ టౌన్ పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ సిబ్బందిని ఉద్దేశించి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్కు వచ్చి బాధితుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించే దిశగా త్వరితగతిన సిబ్బందిని కేటాయించి బాధితులకు తగ న్యాయం చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి పరిశుభ్రతతో ఉంచుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ రికార్డుల నిర్వహణ ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఎలాంటి పెండెన్సీ లేకుండా చూడాలన్నారు. ముఖ్యంగా మహిళల పట్ల వారి ఫిర్యాదుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ మహిళా ఫిర్యాదుదారులకు న్యాయం జరిగే విధంగా సున్నితమైన అంశాలను జాగ్రత్తగా వ్యవహరిస్తూ ఉండాలని సూచించారు. మహిళల పట్ల ప్రత్యేకంగా మహిళా పోలీస్ స్టేషన్ ఉన్నందున ఎలాంటి భార్యాభర్తల సమస్యలు ఉన్న వారిని పరిష్కరించే దిశగా బాధితులకు న్యాయం చేసే దిశగా తగు చర్యలను చేపట్టాలన్నారు. త్వరలో రానున్న ఎన్నికలకు ప్రతి ఒక్కరు పూర్తి సంసిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రతి వార్డుకు పోలీసు అధికారిని కేటాయించి విపియో విధానాన్ని అమలు చేయాలన్నారు. ముఖ్యంగా పట్టణంలో ఓపెన్ డ్రింకింగ్ జరగకుండా గస్తీ నిర్వహించాలన్నారు. పోలీస్ స్టేషన్లో ఉన్న బ్లూ కోర్ట్, డయల్ హండ్రెడ్, స్టేషన్ రైటర్స్, సెక్షన్ ఇంచార్జ్, ఫైవ్ ఎస్, పెట్రో కార్, రిసెప్షన్ లాంటి వర్టికల్సును కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. రాత్రి సమయాలలో గస్తీ నిర్వహిస్తున్న సమయంలో ఆదిలాబాద్ పట్టణంలో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా నిఘా ఏర్పాటు చేయాలన్నారు. ఆదిలాబాద్ పట్టణంలో గంజాయి, మట్కా, పేకాట లాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పర్యవేక్షించాలి అన్నారు.

రాత్రి సమయాలలో మరింత పటిష్టంగా గస్తీ పెట్రోలింగ్ నిర్వహిస్తూ నేరాల అదుపునకు కృషి చేయాలన్నారు. సాయంత్రం సమయాలలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదాలను అరికట్టాలన్నారు. ముఖ్యంగా కేసుల దర్యాప్తునందు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సరైన సమయంలో దర్యాప్తు చేసి కోర్టుల నందు చార్జిషీటు దాఖలు చేసినప్పుడు బాధితులకు సరైన న్యాయం జరుగుతుందని తెలిపారు. దీర్ఘ కాలికంగా పెండింగ్లో ఉన్న కేసుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, ఆదిలాబాద్ టూ టౌన్ ఇన్స్పెక్టర్ సిహెచ్ కరుణాకర్ రావు, ఉమెన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ప్రేమ్ కుమార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవర్ల వృత్తి ఎంతో క్లిష్టమైనదని.. ప్రమాదవశాత్తు ఏమైనా ఘటన జరిగితే కుటుంబానికి బాసటగా కేంద్ర ప్రభుత్వ భీమ పథకాలను తీసుకువచ్చిందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ తెలిపారు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ గత రెండేళ్ల క్రితం ఆదిలాబాద్ లోని డ్రైవర్ సంఘం సభ్యులకు ఎమ్మెల్యే గారు పాయల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తనవంతుగా పోస్ట్ ఆఫీస్ లో ప్రమాద బీమా చేయించారు. ఇటీవల డ్రైవర్ పెద్దింటి ప్రభాకర్ పాముకాటులో మృతి చెందారు. దీంతో ఆయనకు మంజూరైన 10 లక్షల చెక్కును మంగళవారం అందజేశారు. గ్రామాల, పట్టణాల్లో ఇల్లు లేని డ్రైవర్లకు ఇంటి స్థలాలందే విధంగా కృషి చేస్తానన్నారు. డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు... కార్యక్రమంలో డ్రైవర్ సంఘ నాయకులు విట్టల్ గౌడ్. వసంత్ మోహన్ శంకర్ రమేష్ అశోక్ స్వామి భారతీయ జనతా పార్టీ నాయకులు విజయ్




మయూర్ చంద్ర అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు



అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ : ఆదిలాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సాత్నాల మండలం ఖార గ్రామానికి చెందిన పటేల్ తో పాటు కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో బిజెపిలో చేరారు. కేంద్ర ప్రభుత్వం పథకాలు నేడు జిల్లాలో వందల కోట్ల నిధులు వ్యయంతో కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఇంకా రాబోయే రోజులలో ప్రత్యేకంగా కేంద్రం నుండి నిధులు తీసుకోరావడానికి కృషి చేస్తామన్నారు. శాసనసభ ఎన్నికల్లో ఏ విధంగా అయితే తనను నిండు మనసుతో గెలిపించారు అదేవిధంగా రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. వీరితోపాటు బిజెపి నాయకులు పోతురాజు రమేష్. సుభాష్. సురేష్ తదితరులు ఉన్నారు


## 'వార్' బ్యూటీ హొయలు చూశారా!



తెలుగులో నాని హీరోగా నటించిన 'ఆహా కళ్యాణం' సినిమాలో హీరోయిన్గా నటించిన ముద్దుగుమ్మ వాణి కపూర్. తెలుగులో నాని హీరోగా నటించిన 'ఆహా కళ్యాణం' సినిమాలో హీరోయిన్గా నటించిన ముద్దుగుమ్మ వాణి కపూర్. సినిమా ఇండస్ట్రీలో తెరంగేట్రం చేసిన చాలా కాలం తర్వాత బ్రేక్ దక్కింది. 2013లో శుద్ధ దేశీ రొమాన్స్ సినిమాతో ఇండస్ట్రీలో నటిగా అడుగు పెట్టిన వాణి కపూర్ ఆ తర్వాత చేసిన ఆహా కళ్యాణం, బేఫికర్ సినిమాలు పెద్దగా ఆడకపోవడంతో దాదాపు అయిదు సంవత్సరాలు హిట్ కోసం వెయిట్ చేయాల్సి వచ్చింది. ఎప్పుడైతే ఈ అమ్మడికి హృతిక్ రోషన్ 'వార్' సినిమాలో నటించే అవకాశం దక్కిందో అప్పుడే ఈ అమ్మడి ఫేట్ మారిపోయింది. బాలీవుడ్లో వార్ సినిమా ఈమెకు బ్రేక్ ఇచ్చింది. ఆ సినిమా తర్వాత వరుసగా సినిమాలు చేస్తూ బిజీగా ఉంది. వార్ సినిమా తర్వాత వాణి కపూర్ బాలీవుడ్లో 2021లో బెల్ బాటమ్, చండీగఢ్ కరే ఆషికి సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమాలు సైతం వాణి కపూర్ క్రేజ్ను పెంచాయి. స్టార్ హీరోల సినిమాల్లో నటిస్తూ ఉండటంతో ఈ అమ్మడి క్రేజ్ పెరుగుతూ బాలీవుడ్లో స్టార్ హీరోయిన్స్ జాబితాలో చేరింది. ప్రస్తుతం ఈ అమ్మడు బాలీవుడ్ టాప్ స్టార్ హీరోయిన్గా కొనసాగుతున్న విషయం తెల్సిందే. ప్రస్తుతం ఈ అమ్మడి చేతిలో నాలుగు సినిమాలు ఉన్నాయి. ఈమె నటించిన రైడ్ 2 సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. ఆ సినిమా విజయంపై వాణి కపూర్ చాలా నమ్మకంగా కనిపిస్తుంది. సినిమాల్లో ఈ మధ్య కాలంలో చాలా బిజీ అయిన వాణి కపూర్ సోషల్ మీడియాలో భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ను సొంతం చేసుకుంది. ఇన్స్టాగ్రామ్లో ఈ అమ్మడు దాదాపుగా 80 లక్షల ఫాలోవర్స్ను సొంతం చేసుకుంది. తన ఫాలోవర్స్ని ఎంటర్ టైన్ చేయడం కోసం వాణికపూర్ రెగ్యులర్గా తన అందమైన ఫోటోలను షేర్ చేయడంతో పాటు, రెగ్యులర్ సినిమా అప్డేట్స్, తన పర్సనల్ లైఫ్ కి సంబంధించిన ఫోటోలు, వీడియోలను షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా మరోసారి ఈమె తన అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. ఎప్పటిలాగే ఈసారి కూడా అందంతో ఆకట్టుకుంది. కలర్ఫుల్ ప్రోమో! లాంగ్ ఫ్రాక్లో సింపుల్ మేకోవర్తో, లూజ్ హెయిర్ స్టైల్తో సింప్లీ సూపర్ అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇంతటి అందగత్తెకు చాలా ఆలస్యంగా ఆఫర్లు వస్తున్నాయని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. మరికొందరు వాణి కపూర్ వయసు పెరుగుతున్నా కొద్ది మరింత అందంగా కనిపిస్తుందని అంటున్నారు. ప్రస్తుతం ఈమె నటిస్తున్న సినిమాల్లో రైడ్ 2 తో పాటు మరో రెండు లేదా మూడు సినిమాలు ఈ ఏడాదిలోనే ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు

## సౌత్ డైరెక్టర్లకు సిగ్నల్ పంపిన 'సాహో' బ్యూటీ

సాహో చిత్రంలో శ్రద్ధా కపూర్, జాక్విలిన్ ఫెర్నాండెజ్, మదిరా భేడి లాంటి భామలు నటించిన సంగతి తెలిసిందే. సాహో చిత్రంలో శ్రద్ధా కపూర్, జాక్విలిన్ ఫెర్నాండెజ్, మదిరా భేడి లాంటి భామలు నటించిన సంగతి తెలిసిందే. వీళ్లతో పాటు పోలీస్ అధికారి పాత్రలో కనిపించింది ఈవ్ లిన్ శర్మ. వాజీ నగరంలో స్పెషల్ పోలీసాఫీసర్ వింగ్ లో పని చేసే హాటెస్ట్ పోలీస్ అధికారిగా .. నీల్ నితిన్ కొలీగ్ గా కనిపించింది శర్మ గాళ్. అయితే సిన్సియర్ పోలీస్ అధికారిణిగా యూనిఫాంలో కనిపించిన ఈవ్ లిన్ ఒరిజినల్ గా బోల్డ్ అమ్మాయి. ప్రస్తుతం పెళ్లయి ఒక బిడ్డ తల్లి కూడా. అయినా కానీ తనలో ఎంతమాత్రం వేడి తగ్గలేదు అనేందుకు ఇదిగో ఇక్కడ ఈ ఫోటోనే ప్రూఫ్. నన్ను ఇలా చూస్తే జీవితం తలకిందులే! అనేంతగా కవ్విస్తోంది మరి. వేడి పెంచడం ఈ అమ్మడి రెగ్యులర్ హ్యాబిట్. సుదీర్ఘ కాలం బాలీవుడ్ లో ఉన్నా ఈవ్ లిన్ పెద్ద స్టార్ కాలేకపోయింది. బాలీవుడ్ లో యే జవానీ హై దివానీ– యారియాన్ లాంటి చిత్రాల్లో నటించిన ఈ భామ స్టార్ గా బిజీ అయిపోతుందని భావించినా ఆశించిన రేంజుకు చేరలేకపోయింది. బాలీవుడ్ లో సరైన గాడ్ ఫాదర్ లేకపోవడంతో ఈవ్ లిన్ కెరీర్ జర్నీ ఆశించినంతగా సాగలేదు. ఆ క్రమంలోనే ఆస్ట్రేలియలో డాక్టర్ వృత్తిలో ఉన్న తుషాన్ ని వివాహం చేసుకుంది. ఇక పెళ్లి తర్వాతా ఈవ్ లిన్ నటనా కెరీర్ మరింత నెమ్మదించింది. ప్రస్తుతం బాలీవుడ్లో రీఎంట్రీ కోసం సిద్ధమవుతోంది. మారిన ట్రెండ్ లో సౌత్ లోను నటించేందుకు ఈ భామ సిద్ధమేనని నిర్మాతలకు సిగ్నల్స్ పంపుతోందట. తాజాగా ఈవ్ లిన్



స్వయంగా షేర్ చేసిన రెడ్ హాట్ ఫోటోషూట్ ఇంటర్నెట్ లో వైరల్ గా మారింది. ఈ ఫోటోగ్రాఫ్స్ లో ఈవ్ లిన్ స్పెషల్ గా కనిపిస్తోంది. అమ్మగా మారడానికి ముందు జీవితంలో ఇలా ఉన్నాను. మరపురాని ఇండియా షూట్కి తిరిగి వస్తున్నాను – ఎందుకంటే కొన్ని క్షణాలు రెండవ స్పాట్లైట్కు అర్హమైనవిఅని తాజా ఫోటోషూట్ కి క్యాప్షన్ ఇచ్చింది.







ఈశాన్యామహేశ్వరిహాట్ ఇన్ బ్లూ

## నెహా షెట్టీ.. డైమండ్ లాంటి గ్లామర్ డోస్

తెలుగు తెరపై ఆకట్టుకునే అందంతో పాటు స్టైల్ స్టేట్మెంట్ను మిక్స్ చేస్తూ దూసుకుపోతున్న నెహా షెట్టీ.. తన లేటెస్ట్ ఫొటోషూట్తో మరోసారి సోషల్ మీడియాను షేక్ చేసింది తెలుగు తెరపై ఆకట్టుకునే అందంతో పాటు స్టైల్ స్టేట్మెంట్ను మిక్స్ చేస్తూ దూసుకుపోతున్న నెహా షెట్టీ.. తన లేటెస్ట్ ఫొటోషూట్తో మరోసారి సోషల్ మీడియాను షేక్ చేసింది. డ్రీమ్లా కనిపించే ఓ వైట్ లెహంగా లుక్లో నెహా చేసిన అటిట్యూడ్ పాస్.. ఫ్యాషన్ వలయంలో ఉన్నవారిని ఆకట్టుకుంది. ఈ లుక్లో ఆమె 'ఐ వాక్డ్ అవుట్ ఆఫ్ ఎ డ్రీమ్ బట్ మేక్ ఇట్ ఫ్యాషన్' అని క్యాప్షన్ పెట్టింది. వైట్ లెహంగాలో నెహా షెట్టీ రాయలుక్లో బ్యూటీఫుల్ అనే కామెంట్స్ వస్తున్నాయి. ఈ లుక్లో ఆమె ఫోటోలపై నెటిజన్ల నుంచి భారీ స్పందన వచ్చింది. స్పెషల్గా ఆమె క్యారిజ్మా, మేకప్, జ్యూవెలరీ అన్ని బ్యూటిఫుల్గా బ్యాలెన్స్ అయ్యాయి. ప్రత్యేకించి ఆమె ఇచ్చిన ఐ ఎక్స్ప్రెషన్స్ ఈ ఫోటోలకు ఎనలేని గ్రేస్ తెచ్చాయి. నెహా షెట్టీ కెరీర్ విషయానికి వస్తే.. ఆమె మొదటిగా కన్నడ సినిమాల ద్వారా సినీ ప్రపంచంలోకి అడుగుపెట్టింది. తరువాత తెలుగు ఇండస్ట్రీలో డీజే టిల్లు వంటి సినిమాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆమె గ్లామర్తో పాటు ప్రొఫెషనల్ పెర్ఫార్మెన్స్ కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. 'రూల్స్ రంజన్', 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' వంటి సినిమాల్లోనూ నెహా నటనకు మంచి మార్కులు వచ్చాయి.



Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com